ఆలూరి బైరాగి గారి కవితా ఝరిలోని ఒక చిన్న మెరుపు, మనసుని మైమరపించే మరపు తునక

చీకటి పడింది తల్లీ ! దీపం చూపవేలనే!
మాకై దీపం చూపవేలనే
ఆట పాటల ప్రొద్దు బుచ్చినవి
పిట్టల గూటికి తిరిగి వచ్చినవి
రెక్కలార్చి పనలెల్ల నొచ్చినవీ
సంజ మనక నిన్ను దరియ వచ్చితిమి కోపమేలనే!
మాకై దీపం చూపవేలనే!
పాపపుణ్యములు పరచిన బాటల
కూడని వేడుక కూడిన చోటుల
పయనించాం మా పసిచెలగాటల
మలిన దేహాలము, చల్లని చేతులు చాపవేలనే!
మాకై దీపం చూపవేలనే!
నీ గొంతుక వినిపించని గేహం
మా మదిలో దుర్భర సందేహం
దీపికగా వెలిగే నీ స్నేహం
ఈ దోబూచుల పెను జీకటిలో దాపనేలనే
మాపై కోపం చూపనేలనే!
తల్లీ దీపం చూపవేలనే!

Keywords: Aloori bairAgi kavita, AlUri bairAgi gAri kavitalu, bairAgi kavitvam



PDF created with pdfFactory trial version www.pdffactory.com